ఎఐఎల్‌యు రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఎఐఎల్‌యు) ఆధ్వర్యంలో గుంటూరులో ఆగస్టు 12 , 13 తేదీలలో నిర్వహిస్తున్న 12వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్‌రెడ్డి, కార్యదర్శి వెంకటరాముడు పిలుపునిచ్చారు. బుధవారం ఐలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలను మొదటి రోజు మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ ప్రారంభిస్తారని, రెండో రోజు సమావేశంలో ప్రముఖ న్యాయవాది, లౌకికవాదం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు గొప్ప కషి చేస్తున్న తీస్తా సెతల్వాడ్ పాల్గొంటాని తెలిపారు. న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు పాల్గొని రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలు మాజీ అధ్యక్షులు మల్లికార్జున, ఐలు గౌరవాధ్యక్షులు సీతారాంరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరు యాదవ్, సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు సూర్యచంద్ర, బాలాజీ నాయక్, మలేష్ గౌడ్, చైతన్య ప్రకాష్ పురుషోత్తం, నాగరాజు, ధరమ్‌సింగ్ నాయక్ పాల్గొన్నారు.

అధికార దర్పం..!

◆ మద్యం పట్టుకుంటావా అంటూ సెబ్ అధికారులపై ఆగ్రహం ◆ కార్యాలయానికెళ్లి వైసిపి నేతల హల్‌చల్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వైసిపి నేతలు కొంత మంది అధికార దర్పాన్ని ప్రదర్శించారు. తమ వారు తీసుకెళ్తున్న మద్యాన్ని పట్టుకుంటారా అంటూ సెబ్ అధికారులపై ఆ పార్టీ నేతలు చిందులు తొక్కారు. ఏకంగా కార్యాలయానికెళ్లి దురుసుగా ప్రవర్థించడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. అనంతపురానికి చెందిన గుజ్జల సురేష్ అనే వ్యక్తి ఏకంగా వంద మద్యం బాటిళ్లను తీసుకుని వెలుతుండగా సెబ్ అధికారులు గుర్తించి పట్టుకున్నారు. సదరు వ్యక్తి అధికార పార్టీ కార్పొరేటర్ అయిన సాకే చంద్రశేఖర్, కమల్‌భూషణ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వారు తమ అనుయాయులతో కలసి సెబ్ కార్యాలయానికి బుధవారం సాయంత్రం వెళ్లారు. అక్కడికెళ్లి మద్యం బాటిళ్లు ఏ విధంగా పట్టుకుంటారని ప్రశ్నించారు. ఇదే సందర్భంలో ఎస్ఐ సీటులో కూర్చోవడానికి ప్రయత్నించారు. అధికారి సీటులో కూర్చోవద్దని మహిళా కానిస్టేబుల్ చెప్పడంతో ఆమెపై చిందులు తొక్కారు. ప్రజాప్రతినిధులమైన తమనే సీటులో కూర్చోవద్దంటావా అని ఆమెపై చిందులు తొక్కారు. ఇంతలోనే ఎస్ఐ మునిస్వామి అక్కడికి చేరుకున్నారు. ఆయన పట్ల కూడా ఇద్దరు నేతలు దురుసుగా వ్యవహరించినట్టు సమాచారం. అడ్డుకోబోయిన కానిస్టేబుల్ శేఖర్, మహిళా కానిస్టేబుల్ రాధమ్మ తదితరుల పట్ల కూడా ఇదే తీరుతో వ్యవహరించారు. జరిగిన ఘటనకు సంబంధించిన వీడియోలు సైతం బయటకు రావడం పెద్ద చర్చనీయాంశమైంది. దీనిపై ఫిర్యాదు చేయడానికి ప్రయత్నిస్తే దాన్ని అడ్డుకునేందుకు పైస్థాయి నుంచి ఒత్తిళ్లు తీసుకొచ్చే ప్రయత్నాలు చేసినట్టు ఆరోపణలున్నాయి.



అనంతపురం సెబ్ కార్యాలయంలోమహిళా కానిస్టేబుల్‌పై చిందులు తొక్కుతున్న అధికారపార్టీ నాయకులు

సమస్యను సద్దుమణిచేందుకు యత్నం.?

అధికార పార్టీ నేతల వ్యవహారం బయటకొచ్చినప్పటికీ సైలెంట్‌గా సదుమణించేందుకు కొంత మంది అధికారపార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. అధికారపార్టీ ప్రజాప్రతినిధులు కావడంతో అధికారులను సైలెంట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికారులపై తీవ్రమైన ఒత్తిళ్ల తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. బాటిళ్ల అన్నీ ఒకేసారి తీసుకెళ్లలేదని, విడివిడిగా బిల్లులు చేసినట్టు అధికారపార్టీ నేతలు చబుతున్నారు. నిబంధనల ప్రకారమైతే మూడు బాటిళ్లకు మించి ఒక వ్యక్తి తీసుకెల్లడానికి వీల్లేదు. కాని ఇక్కడ ఒకేసారి తీసుకెళ్లినప్పటికీ వేరువేరుగా తీసుకున్నట్టు చెప్పి అసలు విషయాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగుతున్నట్టు ఆరోపణలున్నాయి.

దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటాం
అడిషనల్ ఎస్పీ రామకృష్ణ

సెబ్ కార్యాలయంలో జరిగిన ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ విలేకరులకు రామకృష్ణ తెలిపారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో మాట్లాడుతున్న కలెక్టర్

గిరిజనుల అభివృద్ధికి చేయూత

కలెక్టర్ ఎం.గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకుని గిరిజనులు మరింత అభివద్ధి చెందాలని కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. బుధవారం నాడు అనంతపురం నగరంలోని అంబేద్కర్ భవన్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ కుషాల్ జైన్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సంత్ సేవాఘడ్ వద్ద జరిగే కార్యక్రమం వల్ల జిల్లాకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. సేవాఘడ్‌ను ప్రోత్సహించి మరింత గుర్తింపు వచ్చేలా అందరి సహాయ సహకారాలు అవసరమన్నారు. జిల్లా జనాభాలో 3.8 శాతంవరకు ఎస్టీ జనాభా ఉన్నప్పటికీ వారికున్న ప్రాముఖ్యత ఎక్కడ తగ్గలేదన్నారు. గిరిజనుల సమస్యలను పరిగణలోకి తీసుకుని వాటి పరిష్కారానికి కషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో డిటిడబ్ల్యుఒ అన్నాదొర, ఆల్ ఇండియా బంజారా సంఘం అధ్యక్షులు కేశవ నాయక్, జివివిఎస్ స్టేట్ ప్రెసిడెంట్ శివశంకర్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి, శ్రీరామిరెడ్డి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

స్టగుల్ కమిటీ ఏర్పాటు... ఉమ్మడిగా సమ్మె నోటీస్

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

అనంతపురం ఉమ్మడి జిల్లా శ్రీ సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్ట్రగుల్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు, ఐఎఫ్‌టియు, వైఎస్ఆర్‌టియు సంయుక్త ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి కార్మికుల సమస్యల పరిష్కారానికి జెవివి జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి స్ట్రగుల్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాగునీటి సరఫరా కార్మికుల మూడు యూనియన్‌లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఉపేంద్ర, వైఎస్ఆర్‌టియు రాష్ట్ర నాయకులు కెవి.రమణ, తదితరులు హాజరై చర్చించారు. సమస్య పరిష్కారం కోసం ఉమ్మడిగా పోరాటాలు చేయాలని తీర్మానించారు. బకాయి వేతనాలు, బోనస్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వెంటనే మంజూరు చేయాలని కోరారు. పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా చెల్లించాలన్నారు. పిఎఫ్ అవకతవకల వల్ల కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, ఐదు మంది కార్మికులకు 22 సంవత్సరాల నుంచి చెల్లించిన పిఎఫ్ సుమారుగా ఒక్కొక్కరికి రూ.5 లక్షల రావాల్సి ఉందన్నారు. సమస్యలపై నేడు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ని కలిసి సమ్మె నోటీస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ట్రగుల్ కమిటి నాయకులు గోవిందు, రాజారెడ్డి, కుమార్ నాయుడు, సురేష్ బాబు, శ్రీనివాసులు, తిరుపాల్ నాయక్, ప్రసాద్, లక్ష్మీపతి, రామకష్ణ పాల్గొన్నారు.

కబళించిన మృత్యువు

◆ రోడ్డు ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ మృతి, భార్యకు తీవ్ర గాయాలు

◆ నెత్తురోడి రోడ్డుపై అరగంటపాటు దంపతుల నరకయాతన

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

భార్యాభర్తలు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు. ఉదయం పిల్లలను పాఠశాలలకు పంపి తరువాత వీరు విధులకు బయల్దేరారు. ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న తన భార్యను బస్సు ఎక్కించేందుకు ఆ భర్త తన ద్విచక్రవాహనంలో బయల్దేరాడు. నగరంలోని ఇస్కాన్ టెంపుల్ వద్దకు రాగానే గుర్తు తెలియని వాహనం వీరి ద్విచక్రవాహన్ని ఢీకొంది. దీంతో ఇద్దరూ రక్తపు గాయాలతో రోడ్డుపై పడ్డారు. దాదాపు అరగంట పాటు నరకయాతన అనుభవించారు. ఇలాంటి పరిస్థితుల్లో చుట్టూ ఉన్న వారు చూస్తూ ఉండిపోయారు తప్పా, ఎలాంటి సహాయక చర్యలూ చేపట్టలేదు. రక్తం నెత్తురోడి రక్తపు గాయాలతో ఉన్నా భార్యభర్తలు ఇద్దరూ ఒకరినొకరు ఓదార్చుకున్న ఘటన చూపరులను కంటతడిపెట్టించింది. ఈ ఘటనలో భర్త ఎఆర్ కానిస్టేబుల్ మృతిచెందగా, భార్య ప్రభుత్వ టీచర్ చావుబతుకుల మధ్య చికిత్స పొందుతోంది.

ఘటనా స్థలంలో రక్తపుగాయాలతో భార్యభర్తలు ఉండగా, చూస్తూ ఉన్న స్థానికులు

మృతి చెందిన ఎఆర్ కానిస్టేబుల్ యు.కిరణ్ (ఫైల్ ఫొటో)

అనంతపురం నగరంలోని ఇస్కాన్ టెంపుల్ వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎఆర్ కానిస్టేబుల్ మతి చెందాడు. ఆయన భార్య తీవ్రంగా గాయపడింది. ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్ తెలిపిన వివరాల మేరకు... 2003 బ్యాచ్‌కు చెందిన యు.కిరణ్ (40) ఏఆర్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. 2003లో విధుల్లో చేరిన ఆయన ఐదేళ్ల గ్రేహౌండ్స్‌లో పనిచేసి అనంతరం ఎఆర్‌లోకి మారారు. ఆయన భార్య అనిత తరిమెల జిల్లా పరిషత్ హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తుంది. వీరి స్వగ్రామం ఆత్మకూరు కాగా నగరంలోని ఎస్‌బిఐ కాలనీలో నివాసం ఉంటు న్నారు. బుధవారం ఉదయం సోములదొడ్డి వద్ద భార్యను బస్సు ఎక్కించడానికి వెళ్తుండగా ఇస్కాన్ టెంపుల్ వద్ద గుర్తు తెలియని వాహనం అతివేగంగా వచ్చి వీరిని ఢీకొట్టింది. దీంతో దంపతులిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఇద్దరినీ బెంగళూరుకు తరలిస్తుండగా కిరణ్ మార్గమధ్యంలో మతి చెందారు. భార్య అనిత పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసియులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. వీరికి ఆరవ తరగతి చదువుతున్న యశ్వంత్ నారాయణ, ఐదవ తరగతి చదువుతున్న మణిదీప్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మంటగలిసిన మానవత్వం

ఎఆర్ కానిస్టేబుల్ దంపతులకు జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడి ప్రజలు వ్యవహరించిన తీరు మానవత్వం మంట కలిసిందేమో అనిపించింది. ప్రమాదంలో కిరణ్ కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. అక్కడ గుమిగూడిన ప్రజలు కేవలం 108కి ఫోన్ చేసి చేతులు దులుపుకున్నారు. తీవ్ర రక్తస్రావంతో భార్యాభర్తలు ఇద్దరూ దాదాపు అరగంట పాటు ఒకరినొకరు పట్టుకుని ఓదార్చుకున్నారే తప్ప కనీసం ఏ ఒక్కరూ వారి దగ్గరకు వెళ్లకపోవడం గమనార్హం.

కేంద్రంలోని బిజెపి చర్యలతో దేశానికి నష్టం

◆ ప్రధాని మోడీని గద్దె దించితేనే దేశానికి రక్ష
◆ క్విట్ ఇండియా స్ఫూర్తితో ఉద్యమం
◆ మహాపడావ్‌లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

అనంతపురంలో నిరసన ర్యాలీ చేపడుతున్న ఐక్య కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ప్రజా, కార్మిక, కర్షక, విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఘాతం కలిగిస్తోందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు తెలిపారు. క్విట్ ఇండియా స్ఫూర్తిని కాపాడుకుందామని, మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ అన్ని ట్రేడ్ యూనియన్‌ల ఆధ్వర్యంలో మహాపడావ్ పేరుతో అనంతపురం ఎల్‌ఐసి కార్యాలయం ఎదుట మహాధర్నాను బుధవారం ఉదయం నిర్వహించారు. సిఐటియు, ఎఐటియుసి నగర కార్యదర్శులు వై.వెంకటనారాయణ, ఆకులేడు మల్లికార్జున అధ్యక్షతన నిర్వహించిన మహాధర్నాకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, సిఐటియు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎస్.నాగేంద్రకుమార్, జె.రాజారెడ్డి, ఐఎఫ్‌టియు నాయకులు ఏసురత్నం తదితరులు హాజరై మోదీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఒకే దేశం, ఒకే ఉత్పత్తి, ఒకే కార్పొరేట్, ఒకే పార్టీ విధానాలతో ప్రజాస్వామ్య హక్కులను హరిస్తోందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిని విదేశీయులకు తాకట్టు పెట్టే పద్ధతిలో పరిపాలన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి 2 కోట్లు ఉద్యోగాలు కల్పిస్తాం.. నల్ల ధనం దేశానికి తీసుకొచ్చి పేదల ఖాతాలో జమ చేస్తాం... ప్రజల కొనుగోలు శక్తి పెంపుదల చేస్తామంటూ హామీలిచ్చిన మోడీ 8 ఏళ్లలో చేసింది శూన్యం అన్నారు. అంబానీ, ఆదానీ లాంటి పెట్టుబడిదారుల చేతుల్లోకి దేశా సంపదన పెడుతున్నారని మండిపడ్డారు. కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారన్నారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయకపోవడం మోసపూరితం అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరించరాదని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ సమగ్ర సాంఘిక భద్రత కల్పించాలన్నారు. అందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. ఐఎల్‌డి తీర్మాణాలన్నింటిని అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం, సమాన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు అందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎస్.నాగేంద్రకుమార్, జె.రాజారెడ్డి మాట్లాడుతూ రైతాంగ పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలన్నారు. మణిపూర్, హర్యానా రాష్ట్రాల్లో హింసను అరికట్టి బాధితులను ఆదుకోవాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సమగ్రంగా అమలు చేసి 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. రాష్ట్ర విభజన హామీలు అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బిజెపితో అంటకాగే విధానాలకు స్వస్తి చెప్పి రాష్ట్ర ప్రయోజనాల కసం కేంద్రంతో పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణ, జిల్లా అధ్యక్షులు ఎటిఎం.నాగరాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తలారి రామాంజినేయులు, సిఐటియు నగర నాయకులు శ్రీనివాసులు, చీమల ప్రకాష్‌రెడ్డి, బత్తల ఆదినారాయణ, ఎర్రిస్వామి, తిరుమలేష్, లక్ష్మీనరసమ్మ, మెడికల్ రెప్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్, జిల్లా అధ్యక్షులు సురేంద్ర, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, మల్లికార్జున, కృష్ణుడు, శివ, రాజు, వేణు, ఐఎఫ్‌టియు నాయకులు తిప్పయ్య, సురేష్ పాల్గొన్నారు.

క్విట్ బిజెపితోనే దేశానికి రక్ష
సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

గుంతకల్లు : ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేసి కార్పొరేట్ సేవలో పాలన సాగిస్తున్న బిజెపిని క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్, క్విట్ బిజెపి అనే నినాదంతో ఉద్యమాలు చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ తెలిపారు. బుధవారం స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో క్విట్ బిజెపి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆపార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ హాజరై మాట్లాడారు. ఒకే దేశం ఒకే ఉత్పత్తి ఒకే కార్పొరేట్, ఒకే పార్టీ విధానాలతో దేశంలో ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా బిజెపి పాలన సాగుతోందన్నారు. అధికారంలోకి రాక మునుపు నరేంద్రమోడీ అనేక వాగ్దానాలు చేసి నేటికీ వాటిని నెరవేర్చలేదని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లధనం వెలికితీత, ప్రజల కొనుగోలు శక్తి పెంపు, పేదవాడి అకౌంట్లో రూ.15 లక్షల జమ హామీలు ఇచ్చారన్నారు. 8 ఏళ్లు అవుతున్నా బిజెపి ఈ హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. అంబానీ, ఆదానీ సేవలో తరించే మోడీకి ప్రజల ప్రయోజనాలు పట్టవని దుయ్యబట్టారు. కార్మిక చట్టాలను రద్దు చేసి శ్రమజీవుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల అమ్మకం, ప్రయివేటీకరణ విధానాలను విడనాడాలన్నారు. విశాఖ స్టీల్ ప్రయివేటీకరణను ఆపాలన్నారు. కార్మికులందరికీ సమగ్ర సాంఘిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, నాయకులు దాసరి శ్రీనివాసులు, జగ్గలి రమేష్, మారుతి ప్రసాద్, సాకే నాగరాజు, రంగమ్మ, తిమ్మప్ప, చరణ్, ప్రతాప్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లులో క్విట్ బిజెపి నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్న సిపిఎం నాయకులు

క్విట్ కులం, మతం ఉన్మాదం... : కెవిపిఎస్

బుక్కరాయసముద్రం : దేశంలో క్విట్ కులం, మతం ఉన్మాదం పేరుతో మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలోని బీజేపీ ప్రభుత్వం కులం, మతం ఉన్మాదాన్ని పెంచి లౌకిక రాజ్యంగా ఉన్న భారతదేశాన్ని చీల్చే ప్రయత్నం చేస్తోందన్నారు. గుజరాత్, మణిపూర్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో ఇటీవల మత ఉన్మాదం పెరిగిందన్నారు. దీనికి బిజెపి కారణం అన్నారు. ప్రజలందరూ ఐక్యంగా ఇలాంటి మత ఉన్మాదాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చిన్నాంజనేయులు, రంగాపురం పుల్లప్ప, రైతు సంఘం నాయకులు ఆర్.కుల్లాయప్ప, సంజీవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగలింగమయ్య, పుల్లయ్య, ఎర్రన్న, కెవిపిఎస్ నాయకులు హరికృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, రమేష్, భాస్కర్ పాల్గొన్నారు.

క్విట్ కార్పొరేట్.. సేవ్ ఇండియా.. సేవ్ అగ్రికల్చరల్

రైతులు, కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి శ్రమను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేలా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ రైతు సంఘాల నాయకులు క్విట్ కార్పొరేట్... సేవ్ ఇండియా.. సేవ్ అగ్రికల్చర్ నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాలరంగయ్య, పండ్ల తోటల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి తదితరులు హాజరై టవర్ క్లాక్ సర్కిల్ వద్ద ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు బిహెచ్.రాయుడు, భాస్కర్, బోయ గోపాల్, నాగరాజు, రామక్రిష్ణ, పోతలయ్య, రాము, రాయిడు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి : డివైఎఫ్ఐ

కేంద్రం, రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలకృష్ణ, నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురస్కరించుకుని టవర్ క్లాక్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువకుల పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరి నిరసనగా దేశ స్వతంత్ర పోరాటంలో కీలక మలుపు తిప్పిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, తక్షణమే నోటీఫికేషన్‌లు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

చిరిగిన జెండాతో వారోత్సవాలు మొదలు

◆ మిలీనియం స్తంభానికి పాత జెండానే ◆ కార్పొరేషన్‌లో ఇంకా తెగని గందరగోళం

మిలీనియం స్తంభానికి కార్పొరేషన్ సిబ్బంది ఎగురవేసిన అంచులు చిరిగిన పాత జెండా

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న 'నా దేశం నా మట్టి' కార్యక్రమంలో సమస్యలు తప్పడం లేదు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి షార్ట్ టెండర్ నామినేషన్ పద్ధతి ఇంకా ఓ కొలిక్కి రాలేదు. నామినేషన్ పనులు తమకే వస్తాయన్న ధీమాతో కొందరు ముందుగా జెండాను తెప్పించారు. అయితే ఈ జెండా అంచులు చిరిగిపోయాయి. దీనికి అధికారులు అతుకులు వేసే ఉత్సవాలను ప్రారంభించినట్లు కార్పొరేషన్ ఉద్యోగ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ప్రణాళికా బద్ధంగా చేపట్టాల్సిన ప్రతిష్టాత్మకమైన స్వాతంత్ర దినోత్సవ వేడుక సన్నాహాలు ఇలా తూతూమంత్రంగా నిర్వహించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ నిర్వహణ బాధ్యతను చూసే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శేఖర్ ఈ వ్యవహారాన్ని ముందుగానే గమనించి 10 రోజుల సెలవుపై వెళ్లినట్లు అధికారం వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ పది రోజుల అదనపు బాధ్యతలు స్వీకరించడానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాక్షాయిని తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు షార్ట్ టెండర్ పిలిచాలన్న కమిషనర్ భాగ్యలక్ష్మి ఆదేశాలు అమలు నోచుకోని పరిస్థితి కన్పిస్తోంది. మరోవైపు నామినేషన్ పద్ధతిలో స్వాతంత్ర వారోత్సవాలు చేపట్టాలన్న అంశంపై టెక్నికల్ అనుమతులు ఇప్పటివరకు ప్రారంభంకాకపోవడం అయోమయాన్ని సృష్టిస్తోంది. స్వాతంత్ర వారోత్సవాలకు సంబంధించి రూ.2.50 లక్షలతో ప్రతిపాదనలను అసిస్టెంట్ ఇంజినీర్ ఉమామహేశ్వరి తయారుచేసి ఉంచినట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన స్వాతంత్ర వారోత్సవాల ప్రక్రియ సజావుగా ఏ మేరకు సాగుతుందో అన్న సంశయం అధికార వర్గాల్లో వ్యక్తం అవుతోంది.

కళ్యాణమస్తు, షాదీ తోఫా అందజేత

◆ 836 మందికి రూ.6.49 కోట్ల లబ్ధి ◆ కలెక్టర్ ఎం.గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కింద ఏప్రిల్, జూన్-2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయాన్ని అందించారు. బుధవారం నాడు కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ఏప్రిల్, జూన్-2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 836 మంది లబ్ధిదారులకు రూ.6.49 కోట్ల సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నగర పాలక సంస్థ మేయర్ వసీం, ఎడిసిసి బ్యాంక్ ఛైర్‌పర్సన్ లిఖిత, ఆర్టీసీ రీజినల్ డైరెక్టర్ మంజుల, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 6.49 కోట్ల రూపాయల మెగా చెక్కును లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి కుష్బు కొఠారి, మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

కళ్యాణమస్తు, షాదీతోఫా మెగా చెక్కును అందిస్తున్న కలెక్టర్ తదితరులు

10న షాపుల వేలం

రాయదుర్గం : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కూరగాయల మార్కెట్ మొదటి అంతస్తులోని 42 షాపులకు ఈ నెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు గుడ్ విల్ పద్ధతిన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పాల్గొనదలచిన వారు సాల్వ్ ఇన్ సర్టిఫికెట్ అందజేసి వేలం పాటలో పాల్గొనవచ్చు అన్నారు. మరిన్ని వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

IN THE COURT OF 2nd ADDITIONAL SENIOR CIVIL JUDGE :: NANDYAL
E.A.NO.45/2022 in E.P.No.131/2015 in O.S.NO.195/2011

విరగనబోయిన చిన్న వీరయ్య, వయస్సు 72 సం॥లు, తండ్రి. వెంకటయ్య హిందూ, రిటైర్డ్ ఉద్యోగి, నివాసము: ఇం.నెం.28-768-19-2 ఎల్, లలితా నగర్, ఎన్.జి.ఓ కాలనీ, నంద్యాల టౌన్

-అర్జీదారు/డిక్రీ హోల్డరు

-VS-

1) బంగారు చిన్న సుబ్బరాయుడు, వయస్సు 76 సం॥లు, తండ్రి :రామయ్య, హిందూ, వ్యాపారము, కానాల గ్రామము, నంద్యాలండలము, ప్రస్తుత నివాసము : ఇ.నెం. 1-1-485ఇ ఇందిరా నగర్, అనంతపురం టౌన్ మరియు జిల్లా.

(మరణించినందున వారసులు 2 నుండి 4 వరకు)

2) బంగారు లక్ష్మీదేవి, వయస్సు 75 సం॥లు, భర్త : బంగారు చిన్న సుబ్బరాయుడు, హిందూ, గృహిణి, ప్రస్తుత నివాసము : ఇం.నెం. 1-1-485, ఇందిరా నగర్, అనంతపురం టౌన్ మరియు జిల్లా.

3) అల్లం సుధా మహేశ్వరి, వయస్సు 51 సం॥లు, భర్త : అల్లం బాల రంగయ్య, తండ్రి బంగారు చిన్న సుబ్బరాయుడు, హిందూ, గృహిణి, నివాసము : ఇం.నెం. 28/780/ఎ2, ఎన్.జి.ఓ కాలనీ, ఓం శాంతి వద్ద, నంద్యాల టౌన్, కర్నూలు జిల్లా..

4) బంగారు సుధాకర్, వయస్సు 47 సం॥లు, తండ్రి : బంగారు చిన్న సుబ్బరాయుడు, హిందూ, ప్రైవేటు ఉద్యోగం, నివాసము : ఇం.నెం. 1-1-485, ఇందిరా నగర్, అనంతపురం టౌన్ మరియు జిల్లా.

-రెస్పాండెంట్స్/జడ్జిమెంటు డెటార్స్

రెస్పాండెంట్స్/జడ్జిమెంటు డెటార్స్ నెం.2&4 నోటీసులు

పై నెంబరు అమలు అర్జీనందు మొదటి జడ్జిమెంటు డెటార్ బంగారు చిన సుబ్బరాయుడు చనిపోయినందున, జడ్జిమెంటు డెటార్స్ నెం.2 భార్య అయిన్నూ మరియు నెం.4 కుమారుడు అయినందున, మిమ్ములను రెస్పాండెంట్స్ నెం.2 &4 గా చేర్చుటకు కోర్టువారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపించినను, మీరు ఉద్దేశ్య పూర్వకముగా తీసుకొనకుండా తప్పించుకొని తిరుగుతూ కాలయాపన చేసియున్నారు. కావున పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టువారి ఎదుట 25.08.2023 వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల పై అమలు అర్జీని మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

తాతి రెడ్డి రామగోపాల రెడ్డి

అమలు అర్జీదారు తరపున అడ్వకేటు, నంద్యాల.

IN THE COURT OF 2nd ADDITIONAL SENIOR CIVIL JUDGE :: NANDYAL
E.A.NO.44/2022 in E.P.No.131/2015 in O.S.NO.195/2011

విరగనబోయిన చిన్న వీరయ్య, వయస్సు 72 సం॥లు, తండ్రి. వెంకటయ్య హిందూ, రిటైర్డ్ ఉద్యోగి, నివాసము: ఇం.నెం.28-768-19-2 ఎల్, లలితా నగర్, ఎన్.జి.ఓ కాలనీ, నంద్యాల టౌన్

-అర్జీదారు/డిక్రీ హోల్డరు

-VS-

1) బంగారు చిన్న సుబ్బరాయుడు, వయస్సు 76 సం॥లు, తండ్రి :రామయ్య, హిందూ, వ్యాపారము, కానాల గ్రామము, నంద్యాలండలము, ప్రస్తుత నివాసము : ఇ.నెం. 1-1-485ఇ ఇందిరా నగర్, అనంతపురం టౌన్ మరియు జిల్లా.

(మరణించినందున వారసులు 2 నుండి 4 వరకు)

2) బంగారు లక్ష్మీదేవి, వయస్సు 75 సం॥లు, భర్త : బంగారు చిన్న సుబ్బరాయుడు, హిందూ, గృహిణి, ప్రస్తుత నివాసము : ఇం.నెం. 1-1-485, ఇందిరా నగర్, అనంతపురం టౌన్ మరియు జిల్లా.

3) అల్లం సుధా మహేశ్వరి, వయస్సు 51 సం॥లు, భర్త : అల్లం బాల రంగయ్య, తండ్రి బంగారు చిన్న సుబ్బరాయుడు, హిందూ, గృహిణి, నివాసము : ఇం.నెం. 28/780/ఎ2, ఎన్.జి.ఓ కాలనీ, ఓం శాంతి వద్ద, నంద్యాల టౌన్, కర్నూలు జిల్లా..

4) బంగారు సుధాకర్, వయస్సు 47 సం॥లు, తండ్రి : బంగారు చిన్న సుబ్బరాయుడు, హిందూ, ప్రైవేటు ఉద్యోగం, నివాసము : ఇం.నెం. 1-1-485, ఇందిరా నగర్, అనంతపురం టౌన్ మరియు జిల్లా.

-రెస్పాండెంట్స్/జడ్జిమెంటు డెటార్స్

రెస్పాండెంట్స్/జడ్జిమెంటు డెటార్స్ నెం.2&4 నోటీసులు

పై నెంబరు అమలు అర్జీనందు మొదటి జడ్జిమెంటు డెటార్ బంగారు చిన సుబ్బరాయుడు చనిపోయినందున, జడ్జిమెంటు డెటార్స్ నెం.2 భార్య అయిన్నూ మరియు నెం.4 కుమారుడు అయినందున, మిమ్ములను రెస్పాండెంట్స్ నెం.2 &4 గా చేర్చుటకు కోర్టువారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపించినను, మీరు ఉద్దేశ్య పూర్వకముగా తీసుకొనకుండా తప్పించుకొని తిరుగుతూ కాలయాపన చేసియున్నారు. కావున పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టువారి ఎదుట 25.08.2023 వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల పై అమలు అర్జీని మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

తాతి రెడ్డి రామగోపాల రెడ్డి

అమలు అర్జీదారు తరపున అడ్వకేటు, నంద్యాల.

IN THE COURT OF 2nd ADDITIONAL SENIOR CIVIL JUDGE :: NANDYAL
E.A.NO.43/2022 in E.P.No.131/2015 in O.S.NO.195/2011

విరగనబోయిన చిన్న వీరయ్య, వయస్సు 72 సం॥లు, తండ్రి. వెంకటయ్య హిందూ, రిటైర్డ్ ఉద్యోగి, నివాసము: ఇం.నెం.28-768-19-2 ఎల్, లలితా నగర్, ఎన్.జి.ఓ కాలనీ, నంద్యాల టౌన్

-అర్జీదారు/డిక్రీ హోల్డరు

-VS-

1) బంగారు చిన్న సుబ్బరాయుడు, వయస్సు 76 సం॥లు, తండ్రి :రామయ్య, హిందూ, వ్యాపారము, కానాల గ్రామము, నంద్యాలండలము, ప్రస్తుత నివాసము : ఇ.నెం. 1-1-485ఇ ఇందిరా నగర్, అనంతపురం టౌన్ మరియు జిల్లా.

(మరణించినందున వారసులు 2 నుండి 4 వరకు)

2) బంగారు లక్ష్మీదేవి, వయస్సు 75 సం॥లు, భర్త : బంగారు చిన్న సుబ్బరాయుడు, హిందూ, గృహిణి, ప్రస్తుత నివాసము : ఇం.నెం. 1-1-485, ఇందిరా నగర్, అనంతపురం టౌన్ మరియు జిల్లా.

3) అల్లం సుధా మహేశ్వరి, వయస్సు 51 సం॥లు, భర్త : అల్లం బాల రంగయ్య, తండ్రి బంగారు చిన్న సుబ్బరాయుడు, హిందూ, గృహిణి, నివాసము : ఇం.నెం. 28/780/ఎ2, ఎన్.జి.ఓ కాలనీ, ఓం శాంతి వద్ద, నంద్యాల టౌన్, కర్నూలు జిల్లా..

4) బంగారు సుధాకర్, వయస్సు 47 సం॥లు, తండ్రి : బంగారు చిన్న సుబ్బరాయుడు, హిందూ, ప్రైవేటు ఉద్యోగం, నివాసము : ఇం.నెం. 1-1-485, ఇందిరా నగర్, అనంతపురం టౌన్ మరియు జిల్లా.

-రెస్పాండెంట్స్/జడ్జిమెంటు డెటార్స్

రెస్పాండెంట్స్/జడ్జిమెంటు డెటార్స్ నెం.2&4 నోటీసులు

పై నెంబరు అమలు అర్జీనందు మొదటి జడ్జిమెంటు డెటార్ బంగారు చిన సుబ్బరాయుడు చనిపోయినందున, జడ్జిమెంటు డెటార్స్ నెం.2 భార్య అయిన్నూ మరియు నెం.4 కుమారుడు అయినందున, మిమ్ములను రెస్పాండెంట్స్ నెం.2 &4 గా చేర్చుటకు కోర్టువారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపించినను, మీరు ఉద్దేశ్య పూర్వకముగా తీసుకొనకుండా తప్పించుకొని తిరుగుతూ కాలయాపన చేసియున్నారు. కావున పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టువారి ఎదుట 25.08.2023 వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల పై అమలు అర్జీని మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

తాతి రెడ్డి రామగోపాల రెడ్డి

అమలు అర్జీదారు తరపున అడ్వకేటు, నంద్యాల.

విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు

ప్లీనరీ సమావేశాల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్

ప్రజాశక్తి-గుంతకల్లు

నూతన విద్యా విధానం ముసుగులో ప్రభుత్వ విద్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్ హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా 30వ ప్లీనరీ సమావేశాలు బుధవారం గుంతకల్లు వేదికగా జరిగాయి. ముందుగా ముఖ్యఅతిథి ప్రసన్న కుమార్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రసన్నకుమార్, జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగం పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ విద్యార్థులకు విద్యను దూరం చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే ప్రయివేట్ యూనివర్సిటీలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీల్లో ప్రమాణాలను దిగజారుస్తుందన్నారు. డిగ్రీలో 4 ఏళ్ల హానర్స్ విధానాన్ని తీసుకొచ్చి విద్యార్థులను చదువుకు దూరం చేస్తోందన్నారు. అదే బాటలో రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం విలీనం పేరుతో పాఠశాలలను తొలగించి ప్రైమరీ విద్యను నిర్వీర్యం చేస్తోందన్నారు. జాతీయ నూతన విద్యా విధానాన్ని దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నా రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం కేసులకు భయపడి దేశంలోనే ప్రథమంగా రాష్ట్రంలోనే అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తున్నామని చెబుతూ ప్రభుత్వ పథకాలు కొద్ది మందికే అమలు చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందని దుయ్యబట్టారు. వసతి దీవెన, విద్యా దీవెన అరకొరగానే తల్లుల ఖాతాల్లో వేసి మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నేటికీ పాఠ్య పుస్తకాలు ఇవ్వలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగడుతూ భవిష్యత్తులో సమరశీల ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ఆగస్టు చివర వారంలో జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్రలు నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యాన్ని కలిగిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కమిటీ సభ్యురాలు రజిత, రాష్ట్ర కమిటీ సభ్యులు వైటీసి రమేష్, జిల్లా అధ్యక్షులు బంగి శివ, ఆఫీస్ బేరర్స్ తరిమెల గిరి, రావిపల్లి సూర్యప్రకాష్, సిద్ధార్థ, వెంకటేష్, వరుణ్, అశోక్, నాయకులు హరీష్, భీమేష్, సంజీవ, ఆష్రఫ్, తదితరులు పాల్గొన్నారు.

ప్లీనరీ సమావేశాల్లో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-బెళుగుప్ప

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్ పనిచేస్తున్నారని ఉరవకొండ నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని విరుపాపల్లి గ్రామంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించగా విశ్వ ముఖ్య అతిథిగా హాజరుకాగా స్థానిక నాయకులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పథకాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్ర, తహశీల్దార్ డి.ఓబులేసు, విద్యుత్ అధికారి గంగాధర, ఎఓ వృధ్వీసాగర్, హౌసింగ్ ఎఇ శివారెడ్డి, ఎంపిపి పెద్దన్న, సర్పంచి ఉమాపతి నాగిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, రామాంజనే యులు, కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపిటిసి ప్రసాద్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే టిడిపి అల్లర్లు

'గడప గడపకూ' కార్యక్రమం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వానికి లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేని చంద్రబాబు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో రాజకీయాల లబ్ధి కోసం ప్రాజెక్టుల పరిశీలన ముసుగులో అల్లర్లు సృష్టించేందుకు పూనుకున్నారని మండిపడ్డాడు. అలాగే మంత్రి పెద్దిరెడ్డి ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి ఘర్షణలకు పాల్పడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే ఓటుతో బుద్ధి చెబుతార న్నారు. ఇకనైనా చంద్రబాబు జిమ్మిక్కుల రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. బిటిపి ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ. 208 కోట్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు.

ప్రజలతో మాట్లాడుతున్న విశ్వేశ్వరరెడ్డి

మెనూ ఛార్జీలు పెంచాలని కోరుతున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, సిఐటియు నాయకులు

మధ్యాహ్న భోజనం మెనూ ఛార్జీలు పెంచాలి

ప్రజాశక్తి-పుట్లూరు

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు మెనూ ఛార్జీలు వెంటనే పెంచాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ అంశంపై బుధవారం మండల పరిధిలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో సిఐటియు నాయకులు వెంకటరమణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగమణి మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగిపోగా పిల్లలకు ఇచ్చే మెనూ ఛార్జీలు పెంచడం లేదన్నారు. దీనికి తోడు కార్మికులకు పని భారం ఎక్కువైందని వేతనాలు పెంచాలని కోరారు. గతంలో ఇచ్చిన వంట పాత్రలు, వంట గదులు సరిగా లేవని వాపోయారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే మెనూ ఛార్జీలు, కార్మికులకు వేతనాలు పెంచాలని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎండిఎం కార్మికులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఉమాగౌడ్, జిల్లా నాయకులు సూరి, వెంకటచౌదరి, సుధీర్, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహేష్‌బాబు అభిమానుల సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-అనంతపురం

సినీ నటుడు మహేష్ బాబు జన్మదినం సందర్భంగా బుధవారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆయన అభిమానులు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనాధాశ్రమాలు, వద్ధాశ్రమాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలు, ఆసుపత్రుల వద్ద అన్నదానం చేశారు. పలుచోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ప్రిన్స్ బబ్లూ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వాసుపత్రిలో అన్నదాన కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ హరీష్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు. పలు సినిమా థియేటర్లలో ఫ్యాన్స్ బెనిఫిట్ షోగా బిజినెస్ మ్యాన్ సినిమాను ప్రదర్శించారు. ఆయా కార్యక్రమాల్లో కృష్ణ, మహేష్ బాబు అభిమానులు ఎండి హసేన్, నాగరాజు, విజయ్‌కృష్ణ, రవిరాజు, శీన, హరి, కుళ్లాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న మహేష్‌బాబు అభిమానులు

రాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, గుత్తి
E.P.NO:01/2023 in O.S.NO:151/2014

Between:

కె.భాస్కర రెడ్డి ...పిటీషనర్/D.H.R

మరియు

బి.శ్రీరాములు Died by L.Rs
బి.నాగమణి and 2 others ...రెస్పాండెంట్/J.D.R

To

బి.నాగమణి W/o Late బి.శ్రీరాములు
R/.D.No:10/263, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా.

రెస్పాండెంట్స్ J.D.R కు నోటీసు

ఇందుమూలముగా మీకు తెలియజేయడం ఏమనగా పై E.P. నందు పిటీషనర్ D.H.R తన డిక్రీ మొత్తం రాబట్టుకొనుటకు గాను Late బి.శ్రీరాములుకు చెందిన స్థిరాస్థిని వేలంనకు తెచ్చియుంటూ యున్నాడు. సదరు E.P.No:01/2023 కు సంబంధించి వారసులైన మీ హాజరు నిమిత్తం 13/09/2023కు వాయిదా ఉన్నది. పైన తెల్పిన తేదిన మీరు ఖుద్దున గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టు ఎదుట హాజరై అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకోవలెను.లేని యెడల నీ పరోక్షం నందు తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలుపడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

టి.ధనుంజయ, బి.ఎ., బి.ఎల్.,
పిటీషనర్ D.H.R పరం న్యాయవాది, గుత్తి.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, ANANTAPURAMU
I.A.No.16/2023 in O.S.No.15/2023

Between

Ummadisetty Jayalakshimi Devi ...Plaintiff/petitioner

And

Kasetty Nagalakshmamma and 8 others ...Defendants/Respondents

Notice to Defendants/Respondents No.6 and 7

Defendent/Respondent No.6
Smt K.Leelavathi w/o kristaiah D.No.14/618, PRT Street, Dharmavaram Town, Sri Saty sai (Dist).

Defendant /Respondent No.7
K.Sreenivasulu S/o K.Sanjappa, Kesepalli (villeage) Natpala Mandal, Anantapurmu (Dist), Now Residing at D.No. 14/86 PRT Street, Darmavaram Town, Sri Satyasai (Dist).

ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా ప్రతివాదుల హాజరు నిమిత్తం పై కోర్టు నందు 21/09/2023వ తేదికి వాయిదా ఉన్నది. కావున పై తేది రోజు ఉదయం 10:30 గంటలకు ఖుద్దున గానీ వకీలు ద్వారా గాని హాజరై ఏవైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించెదరు.

(By order of the court)

L.PRABHAKAR REDDY,
Advocate, Ananthapuramu.

In the court of the Hon'ble IInd Addl. Junior Civil Judge, (spl mobile court Judge) Ananthapuramu
I.A.No.122/2023 in O.S.No.544/2022

Between:

Smt.Syed Kubra Banu ...petitioner/Plaintiff

V/S

S.Motibaba and 5 others ...Respondents/Defendants

Notice to Respondent/Defendant No:4 & 5

Respondent/Defendant No:4 Rasheed R/o D.No.6/1323 SJP High School Road, Bhagya Nagar, Guntakal, Ananthapuram Dist.

Respondent/Defendant No:5 Shabbier R/o D.No.6/1323 SJP High School Road, Bhagya Nagar, Guntakal, Ananthapuram Dist.

ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా ప్రతివాదులు హాజరు నిమిత్తం పై కోర్టు నందు 25/08/2023వ తేదిన వాయిదా వున్నది. కావున పై తేది రోజు ఉదయం 10:30 గం॥లకు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించెదరను.

(By Order of the Court)

జగన్ అయ్యన్‌గార్, అడ్వకేట్, అనంతపురం

గైర్హాజరీ అధికారులపై చర్యలకు సభ్యుల డిమాండ్

ప్రజాశక్తి -కుందుర్పి

మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయాలని సభ్యులు ఎంపిడిఒకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి కమల నాగరాజు అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించగా 8 మంది మండల స్థాయి అధికారులు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాప్రతినిధులు, అధికారులు ఉండేదని, అయితే కొందరు మండల స్థాయి అధికారు లు విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమయ్యా రని ధ్వజమెత్తారు. ఇకనైనా హౌసింగ్, వైద్యం, విద్యుత్, తదితర శాఖల అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఎంపిడిఒ వెంకటనాయుడు, తహశీల్దార్ విజయకుమారి, జడ్పిటిసి రాధాస్వామి, వైస్ ఎంపిపిలు బిజి సోమనాథ్, శ్రీలక్ష్మీ, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వ సభ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటనాయుడు

ఉపఎన్నికకు పోటాపోటీ

ప్రజాశక్తి-నార్పల

స్థానిక 8వ వార్డు ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ కావడంతో పోటీ చేసేందుకు ప్రధాన పార్టీల మద్దతుదారులు పలువురు ఉత్సాహం చూపుతున్నారు. సర్పంచి ఎన్నికల సమయంలోనే హోరాహోరీగా సాగిన 8వ వార్డు ఎన్నికల్లో టిడిపి మద్దతుదారుడు సాయి 20 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. అయితే కొద్ది రోజుల తర్వాత సాయి ఆత్మహత్యకు పాల్పడడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో వైసిపి, టిడిపి, జనసేన మద్దతుదారులు పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. పోటాపోటీగా సాగే ఈ ఉపఎన్నికలో విజయం ఎవరిని వరిస్తుందో తెలియాలంటే 19వ తేదీ వరకూ వేచి చూడాల్సిందే. ఈ వార్డుకు ఈ నెల 19వ తేదీ ఉపఎన్నిక జరగనుండడంతో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. బుధవారం 4 నామినేషన్లు దాఖలైనట్లు ఎంపిడిఒ కార్యాలయ పర్యవేక్షకురాలు ఉమాదేవి తెలిపారు కొత్త మిద్దె నాగభూషణం, బింగి విజయరాజ్, గుమ్మడం రాధాకృష్ణ, రజిత నామినేషన్ దాఖలు చేశారు.

దేవుని ఉప్పలపాడు సర్పంచికి 2 నామినేషన్లు

పెద్దపప్పూరు : మండల పరిధిలోని దేవుని ఉప్పలపాడు గ్రామపంచాయతీ ఉపఎన్నిక పోరు రసవత్తరంగా మారింది. గతంలో ఎన్నికైన రామ్మోహన్ మృతితో సర్పంచి స్థానం ఖాళీగా ఉంది. దీనికి నోటిఫికేషన్ వెలువడడంతో బుధవారం వైసిపి తరపున కేశగాని కాటమయ్య, తలారి అశ్వత్తు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిలాన్‌బాషాకు సమర్పించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, రామ్మూర్తిరెడ్డి, గార్లదిన్నె సింగిల్‌విండో అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దపప్పూరులో నామినేషన్ వేస్తున్న వైసిపి మద్దతుదారులు

వార్డు మెంబర్‌కు ఒక నామినేషన్ దాఖలు

పుట్లూరు : మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న వార్డు ఉప ఎన్నికకు బుధవారం డి.అనురాధ నామినేషన్ దాఖలు చేశారు. మొదటి రోజు నామినేషన్ వేయలేదు రెండో రోజు 1 నామినేషన్ దాఖలైనట్లు ఎంపిడిఒ యోగానందరెడ్డి తెలిపారు.

హోంగార్డు మృతికి ఎస్పీ నివాళి

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో హోంగార్డు గా పనిచేస్తున్న కంబదూరు మండల పరిధిలోని అండేపల్లి గ్రామానికి చెందిన ఎం.మారెప్ప(38) మంగళవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. పట్టణంలోని కెబి ప్యాలెస్ రోడ్డులో బీట్ విధులు నిర్వహిస్తున్న మారెప్ప మంగళవారం అర్ధరాత్రి కుప్పకూలి పడిపోయాడు. దీంతో సహచరులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. మారెప్పకు భార్య నాగమణి, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. మతదేహాన్ని స్వగ్రామం అండేపల్లికి తరలించారు. దీంతో ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆ గ్రామం వెళ్లి మారెప్ప మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని సూచించారు. అలాగే పోలీసు శాఖ నుంచి అందాల్సిన ప్రయోజనాలను సకాలంలో అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎస్పీతో పాటు కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, సిఐలు శ్రీనివాసులు, తేజోమూర్తి, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

మారెప్ప మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ

మాతాశిశు మరణాలు నమోదైతే చర్యలు

డిఎంహెచ్ఓ యుగంధర్

ప్రజాశక్తి-అనంతపురం

మాతా శిశు మరణాలకు కారణమైన వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి యుగంధర్ హెచ్చరించారు. నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో బుధవారం జిల్లాలోని మాతా, శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ 12 వారాల లోపు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ప్రతి ఎఎన్ఎం దగ్గర ప్రెగ్నెంట్ టెస్ట్ కిట్ ఉండాలన్నారు. మాతా, శిశు మరణాలు జరిగిన వెంటనే పరిశీలించి వాటిని జరగకుండా చూసుకోవాలన్నారు. ప్రతి గర్భిణికి బిపి, రక్త పరీక్ష, హిమోగ్లోబిన్, బరువు పరీక్షలు నిర్వహించాలన్నారు. గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తల్లి బిడ్డల ప్రాణాలు కాపాడే అవకాశం ఒక వైద్య రంగానికే ఉందన్నారు. శిశు మరణాల విషయంలో చాలా వరకూ బరువు తక్కువతో పుట్టిన పిల్లలు, నెలలు నిండక పుట్టిన పిల్లలు చనిపోతుంటారన్నారు. ఈ విషయంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాతా శిశు మరణాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని శిశు మరణాలు జరగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణులు, శిశువులకు అత్యవసర పరిస్థితుల్లో 108, 102 సేవలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుజాత, గైనకాలజిస్ట్ ఇందిర, అనస్థీషియన్ విభాగం అరుణలత, చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ శంకరనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డిఎంహెచ్ఓ యుగంధర్

ఈ క్రాప్ నమోదును వేగవంతం చేయండి: ఎడిఎ

ప్రజాశక్తి-ఉరవకొండ

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఈ క్రాప్ నమోదును వేగవంతంగా చేపట్టాలని ఎడిఎ పద్మజ మండల, గ్రామస్థాయి వ్యవసాయ అధికారులకు సూచించారు. ఆమె బుధవారం ఎఒ శుభకర్‌తో కలిసి రాకెట్ల, మోపిడి గ్రామాల్లోని ఆర్‌బికెలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతులు, గ్రామస్థాయి వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో డివిజన్ వ్యాప్తంగా ఈ సీజన్ లో తక్కువ శాతంలో విత్తనం వేశారన్నారు. ఈ క్రమంలో రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ విత్తనాలను 80 శాతం సబ్సిడీతో అందిస్తుందన్నారు. వీటి కోసం రైతులు ఆర్‌బికెల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్రాప్ నమోదుకు రైతులు సహకరించాలని, ఈ క్రాప్ నమోదు చేసుకోకపోతే ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ లాంటి పథకాలకు అనర్హులవుతారన్నారు. అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచామని తెలిపారు. అనంతరం రాకెట్ల గ్రామానికి చెందిన రైతు పోతప్పకు చెందిన పొలానికి వెళ్లి పొలంబడి నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచి దెయ్యాల నాగరాజు, అశోక్ కుమార్, ఆర్‌బికె సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పొలంబడి నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు రైతులు

'పివికెకె' ప్రాంగణ నియామకాల్లో 15 మంది ఎంపిక

ప్రజాశక్తి-అనంతపురం

నగర శివారులోని పివికెకె ఇంజి నీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 15 మంది ఎంపికైన ట్లు ప్రిన్సిపల్ డా. బండి రమేష్‌బాబు తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లా డుతూ ఇంజినీరింగ్ సివిల్, మెకానికల్, ఈసిఈ, ఈఈఈ విద్యార్థుల కోసం ప్రాంగణ నియామకాలు నిర్వహించామ న్నారు. ఆటో క్యాడ్, మైక్రో స్టేషన్, వైర్‌లెస్ టెలీకమ్యునికేషన్, నిర్మాణ రంగానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని నిష్ణాతులచే అందించడం మూలంగా పివికెకె విద్యార్థుల ఎంపిక సునాయాసంగా జరుగుతోందని, మున్ముందు మరిన్ని బహత్తర ప్రణాళికలతో విద్యార్థులను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ప్రాంగణ నియామక అధికారి డా. భానుకిరణ్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులకు వార్షిక ఆదాయం రూ. 3 లక్షలు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డా. పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు ప్రసాద్, తారక, తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

అండర్-16 క్రికెట్ జిల్లా జట్టుకు తాడిపత్రి క్రీడాకారులు

ప్రజాశక్తి-తాడిపత్రి

జిల్లా అండర్-16 క్రికెట్ జట్టుకు తాడిపత్రి ఆర్‌డిటి క్యాంపు క్రీడాకారులు నలుగురు ఎంపిక కావడంపై కోచ్ భార్గవ్ హర్షం వ్యక్తం చేశారు. గత జులైలో అనంతపురం ఆర్‌డిటి మైదానంలో జరిగిన అండర్-16 జిల్లా సెలక్షన్స్‌లో జిల్లా నలుమూలల నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొనగా తాడిపత్రికి చెందిన మహమ్మద్ తమీం, మహమ్మద్ ఆసిఫ్, సమీర్, షేక్‌సందాని ఎంపికైనట్లు తెలిపారు. వీరు వెంకటగిరిలో ఈ నెల 10 నుంచి 26వ తేదీ వరకూ జరిగే పోటీల్లో పాల్గొంటారని ఆర్‌డిటి క్రికెట్ కోచ్ భార్గవ్, సీనియర్ కోచ్ సాధిక్‌వలి తెలిపారు. తాడిపత్రి క్రీడాకారుల ఎంపిక పట్ల ఎటిఎల్ రామాంజనేయులు, తాడిపత్రి ప్రెసిడెంట్ మహమ్మద్ వలి, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

ఎంపికైన క్రీడాకారులతో కోచ్‌లు సాధిక్ వలి, భార్గవ్

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే పద్మావతి

ప్రజాశక్తి-నార్పల

ప్రభుత్వ సంక్షేమ పథకాలు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా కుల, మత, పార్టీలకు అతీతంగా గడపగడపకూ అందుతున్నాయని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తెలిపారు. మండల పరిధిలోని దుగుమర్రి, నరసాపురం, నీళ్లతోట్టిపల్లి గ్రామాల్లో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డిలకు వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా భావించి సిఎం జగన్ పాలన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంఈఎంఎస్ రాష్ట్ర డైరెక్టర్ రఘునాథరెడ్డి, జడ్పి వైస్ ఛైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపిపి నాగేశ్వరరావు, ఎంపిటిసి శారద, ఎంపిడిఒ దివాకర్, నాయకులు బయపరెడ్డి, నారాయణరెడ్డి, సంజీవరెడ్డి, రఘువీరారెడ్డి, శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గడప గడపకూలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి

'జనఘోష-జనసేన భరోసా'కు విశేష స్పందన

ప్రజాశక్తి-ఉరవకొండ

జనసైనికులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గౌతం కుమార్ పిలుపునిచ్చారు. కూడేరు మండలంలో బుధవారం పార్టీ మండల అధ్యక్షులు నగేష్ ఆధ్వర్యం లో నిర్వహించిన 'జనఘోష-జనసేన భరోసా' కార్యక్రమానికి గౌతం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సంగమేశ్వర ఆలయంలో పూజ లు చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. నగేష్ మాట్లడుతూ అభివృద్ధిని మంట కలిపి స్వార్ధ ప్రయోజనాల కోసం పాకులాడుతున్న అధికార వైసిపికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఉరవకొండ, వజ్రకరూరు, బెళుగుప్ప, విడపనకల్లు, మండలాల అధ్యక్షులు చంద్రశేఖర్, కేశవ, సుధీర్, గోపాల్, నాయకులు అనిల్, రమేష్, గోపి, సాయి, రామంజి, బోగేస్, మనికుమార్, చందు, తదితరులు పాల్గొన్నారు.

కూడేరులో ప్రచారం చేస్తున్న జనసేన పార్టీ నాయకులు

డ్యాన్స్ పోటీల నిర్వహణకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-గుత్తి

డ్యాన్స్ పోటీల నిర్వహణకు మన లక్ష్యం ఛారిటబుల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ నెల 13వ తేదీ పట్టణంలోని స్పందన ఫంక్షన్ హాలులో ఆర్ఆర్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్స్, జూనియర్స్ డ్యాన్స్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు చిట్టి మాస్టర్ న్యాయమూర్తిగా వ్యవహరిస్తారు. ఈ పోటీల నిర్వహణకు ట్రస్ట్ ఛైర్మన్ పి.మంజునాథ్‌నాయుడు రూ. 10 వేలు చెక్కును అకాడమీ నిర్వాహకులు అభిరామ్, రవిలకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాచుపల్లి గంగన్న, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రీస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న మెట్టు

ఇండస్ట్రీస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీని కలిసిన 'మెట్టు'

రాయదుర్గం : అమరావతి సచివాలయంలో ఇటీవలే ఇండస్ట్రీస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.యువరాజ్‌ను ఏపీ ఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి బుధవారం నాడు కలిశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి, తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

నేడు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

బ్రహ్మ సముద్రం : మండల పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం(నేడు) మధ్యాహ్న భోజనం తర్వాత ఆల్బెండజోల్ మాత్రల పంపిణీకి వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ సూచించారు. స్థానిక పిహెచ్‌సిలో బుధవారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 11, 353 మంది పిల్లలు ఉన్నారని, ప్రతిఒక్కరికీ ఈ మాత్రలు వేసి నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని సూచించారు. పిల్లలు పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.

ఆప్కాస్‌లో 36 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది చేరిక

అనంతపురం కలెక్టరేట్ : శ్రీసత్యసాయి జిల్లా కళాశాలల వసతిగృహంలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న సిబ్బందిని ఆప్కాస్‌లో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం సోషల్ వెల్ఫేర్ డిడి మధుసూధన్‌రావు ఆప్కాస్ చేరుస్తూ నియామక ఉత్తర్వులు సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ, ఎస్టీ, బిసి, ఎస్‌డబ్ల్యూఆర్, రెసిడెన్సీయల్ స్కూల్ ఆప్కాస్ నాల్గవ తరగతి సంఘం ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు అధ్యక్షుడు తిప్పయ్య, జిల్లా అధ్యక్షుడు రవీంద్ర, కార్యదర్శి ముత్యాలప్ప, కోశాధికారి శేఖర్ పాల్గొన్నారు.

భూమి రీ సర్వేపై అవగాహన

బుక్కరాయసముద్రం : మండల పరిధిలోని బొమ్మలాటపల్లి గ్రామంలో బుధవారం రీసర్వేపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ డిటి నారాయణస్వామి మాట్లాడుతూ రీ సర్వే ఎలా చేస్తారు, తద్వారా రైతులకు ఉపయోగా లను వివరించారు. ఇది వందేళ్ల తర్వాత జరుగుతున్న సర్వే కావున రైతులందరూ సర్వే జరిగే రోజున వారి పొలంలో హాజరై వారి గట్లను తెలియజేసి సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. తద్వారా హద్దు సమస్యలు పరిష్కారం అవుతాయ న్నారు. ఇది ఉచితంగా జరిగే సర్వే అని, ఎవరూ సచివాలయంలో కానీ మీ సేవలో కానీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి సుధాకరరెడ్డి, మండల సర్వేయర్ రఘునాథ్, విఆర్ఓ శ్రీనివాసరెడ్డి, విలేజ్ సర్వేయర్ తిప్పేస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాలకు రిజిస్ట్రేషన్ చేసుకోండి

బుక్కరాయసముద్రం : రైతులు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సీజన్‌లో విత్తుకోకుండా ఇంకా తమ భూములు ఖాళీగా పెట్టుకున్న రైతులకు ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో ఉలవలు, కొర్రలు, ఉద్దులు, పెసర, తదితర విత్తనాలను ఈ నెల 21వ తేదీ నుంచి అందజేస్తుందన్నారు. కావున రైతులు ముందుగానే ఆర్‌బికెలలో ఆధార్, ఫోన్ నెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

సైన్స్‌ఫేర్‌లో సరస్వతీ శిశుమందిరం విద్యార్థి ప్రతిభ

రాయదుర్గం : సరస్వతీ విద్యా పీఠం ఆధ్వర్యంలో పామిడి కేంద్రంగా ఈ నెల 5, 6 తేదీల్లో జరిగిన జోనల్ స్థాయి సైన్స్ ఫేర్‌లో పట్టణంలోని సరస్వతీ శిశుమందిరం విద్యార్థి లోకేష్ ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల అధ్యక్షులు పి.ధనార్జున తెలిపారు. ఈ పోటీల్లో 8 జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. గణితం క్విజ్‌లో 5వ తరగతి విద్యార్థి లోకేష్ ప్రథమ బహుమతి సాధించడం పట్ల కమిటీ సభ్యులు ప్రశంసించారు. అలాగే ప్రధానాచార్యులు రాజే శ్వరిని అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శి తుకారాం, సంయుక్త కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి సాంబ మూర్తి, కార్యవర్గ సభ్యులు నీలకంఠ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహనీయులను స్మరించుకుందాం

కలెక్టర్ యం. గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం

దేశానికి సేవలను అందించిన మహోన్నత వ్యక్తులను స్మరించుకోవడం మనఅందరి బాధ్యత అని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. బుధవారం నాడు అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి తెలుగు తల్లి విగ్రహం వరకు ఆజాదీకా అమత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి-నా దేశం అనే నినాదంతో హెరిటేజ్ వాక్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎం.గౌతమి, డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కలెక్టర్ కుషాల్ జైన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాల వద్ద పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తెలుగు తల్లి విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆజాదీకా అమత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి-నా దేశం అనే నినాదంతో ఆగస్టు 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుల త్యాగఫలం వల్లనే ఇప్పుడు స్వాతంత్రం అనుభవిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో 76 సంవత్సరాల పాటు ప్రజాస్వామ్య దేశంగా ముందుకు వెళు తున్నామన్నారు. కార్యక్రమంలో అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, డీఆర్డీఏ పీడీ నరసింహారెడ్డి, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్ రెడ్డి, డీఈవో సాయిరాం, పంచాయతీ రాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, జిల్లా పరిషత్ సీఈవో భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో మొక్క నాటిన విద్యార్థులు

ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో 'మేరా మట్టి- మేరా దేశ్'

ఆజాదీ కా అమృత్ మహోత్సవం ముగింపులో భాగంగా బుధవారం నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ ఆధ్వర్యంలో 'మేరా మట్టి-మేరా దేశ్' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించగా ఎస్కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.మురళీధర్ రావు గారు పాల్గొని ఎన్ఎస్ఎస్ విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. అనంతరం 'మేరా మట్టి-మేరా దేశ్' ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి.ప్రభాకర్‌రాజు, డాక్టర్ సాయిరాం, డాక్టర్ ఓబిరెడ్డి, డాక్టర్ మధు సూదన, వెంకటేశ్వరరావు, బాబాఫకృద్దీన్, అలీమ్అజ్మీ, సురేంద్ర, పిడి.చంద్రమోహన్, పిడి.ప్రసాద్, భార్గవి, రేష్మ, శారద, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. అలాగే ఎస్కేయూ కాలేజ్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ పి.సత్యసౌమ్య ఆధ్వర్యంలో 75 మొక్కలు నాటించారు. మాజీ సైనికుడు బిఎ రాజును సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్కేయూ విసి ప్రొఫెసర్ ఎం.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మొక్కలను నాటడంతో పాటు సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.మురళీకృష్ణరావు, ఇతర యూనిట్ పిఒలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని 9 గ్రామ పంచాయతీల పరిధిలో నా భూమి-నా దేశం కార్యక్రమం నిర్వహించారు. టి.వీరాపురంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, జడ్పిటిసి మల్లికార్జున, ఎంపిడిఒ కొం డయ్య, ఎపిఒ నీరజ పాల్గొని మొక్కలు నాటారు. ఇతర పంచాయతీల్లో సచివాలయ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నా మట్టి-నా దేశం కార్యక్రమం చేపట్టినట్లు ప్రిన్సిపల్ రఘురామ్మూర్తి తెలిపారు. ఈ నెల 9 నుంచి 15వ తేదీ వరకు దేశం విషయంలో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపే కార్యక్రమాలు, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. డ్వామా సహకారంతో 225 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నారాయణ, రామకృష్ణ, గోవర్ధన్, వాలంటీర్లు, అధ్యాపకులు వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఉరవకొండ : 'భూమి-నా దేశం' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని విడపనకల్లు ఎంపిడిఒ శ్రీనివాసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోని గ్రామ పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది, గ్రామ, మండల స్థాయి ప్రజాప్రతి నిధులను, ఉపాధి హామీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు.

పుట్లూరు : స్థానిక సచివాలయం ఆవరణలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు మొక్కలు నాటి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ యోగానందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అధికారిణి ఓబులమ్మ, ఐకెపి ఎపిఎం వెంకట్రామిరెడ్డి, హౌసింగ్ ఎఇ లోకేష్ కుమార్, ఎపిఒలు చెన్నకేశవులు, భాగ్యలక్ష్మి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గుత్తి : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఎంపిపి గాండ్లపాటి విశాలాక్షి సూచించారు. మండల పరిధిలోని బసినేపల్లి గ్రామం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ మనుగడ చెట్ల పెంపకంతోనే సాధ్యమన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. అనంతరం హెచ్ఎంని సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఎపిఒ కె.మద్దిలేటి, సర్పంచి మహబూబ్‌బీ, ఉప సర్పంచి హనుమంతు, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

దేశసేవలో సైనికుల పాత్ర అమోఘం

జెన్‌టియు విసి రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

దేశం కోసం భారత సైనికులు వారి జీవితాలను త్యాగం చేసి సేవ చేస్తున్నారని వారికి మనము ఎంత చేసినా తక్కువే అని జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య రంగజనార్ధన పేర్కొన్నారు. బుధవారం స్థానిక జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవాసమితి ఆధ్వర్యంలో మెకానికల్ సెమినార్ హాల్ నందు అజాదీ కా అమృత మహోత్సవ్‌లో భాగంగా నా భూమి- నా దేశం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ సైనికులు దేశానికి ఎంతో గొప్ప సేవలు అందిస్తున్నారని, వారిని సన్మానించడం అందరి బాధ్యత అన్నారు. అనంతరం విశ్రాంత ఆర్మీ ఆఫీసర్ యస్.వెంకటేష్‌ను సన్మానించారు. త్యాగం చేసిన దేశ సేవకులకు గుర్తుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కో ఆర్డినేటర్‌గా డాక్టర్ జి.మమత, రిజిస్ట్రార్ సి.శశిధర్, ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ అరుణ కాంతి తదితరులు పాల్గొన్నారు.

ఓటీపీఆర్ఐలో...

అనంతపురం జెఎన్‌టియు అనుబంధ ఓటీపీఆర్ఐలో బుధవారం నాడు మన భూమి-మన దేశం కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రెండు వందల మొక్కలు నాటారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆచార్య దుర్గాప్రసాద్ ఏఆర్ ఏ.ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారిణి శైలజ పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు మృతికి 'కాలవ' నివాళి

బొమ్మనహాల్ : బొమ్మనహాల్‌కు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కొత్తపల్లి క్రిష్టప్ప అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. క్రిష్టప్ప టిడిపికి చేసిన సేవలను కొనియాడారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. మండల కన్వీనర్ బలరామిరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, రామదాస్, మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గ్రంథాలయం తనిఖీ

శింగనమల : జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ బుధవారం స్థానిక గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే గ్రంథాలయ సెస్ కట్టించాలని గ్రంథాలయ అధికారి జి.కృష్ణను ఆదేశించారు.

ఈవ్‌టీజింగ్ నియంత్రణకు చర్యలు : డిఐజి

అనంతపురం క్రైం : ఆకతాయిలపై నిఘా వేసి ఈవ్ టీజింగ్ నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవా లని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్. అమ్మిరెడ్డి పోలీసు సిబ్బందికి సూచించారు. బుధవారం నాడు నగరంలో నా భూమి -నా దేశం హెరిటేజ్ వాక్ నిర్వహించారు. హెరిటేజ్ వాక్ ర్యాలీ స్థానిక తెలుగు తల్లి కూడలి వద్ద ముగిసింది. ఈ సందర్భంగా డీఐజీ దిశ పెట్రో లింగ్ బందాలతో మాట్లాడారు. నగరంలోని రద్దీ ప్రాంతాల్లో నిఘా వేసి ఆకతాయిల భరతం పట్టాలన్నారు. కళాశాలలు, పాఠశాలలు వదిలే సమయంలో రద్దీ ప్రాంతాలు, కూడళ్లలో అమ్మాయిలపై ఈవ్ టీజింగ్ జరగకుండా ఆయా ప్రదేశాల్లో సంచరిస్తూ నియంత్రించాల న్నారు. దిశ యాప్, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ట్రాఫిక్ అధికంగా ఉన్న కూడళ్లలో స్కూలు పిల్లలు ఇబ్బంది పడకుండా సురక్షితంగా దాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కె.శ్రీనివాసరావు, అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్ రెడ్డి, ఎం.హను మంతు, దిశ డీఎస్పీ ఆంథోనప్ప పాల్గొన్నారు.

తాగునీటి పంపింగ్ ప్రారంభం

రాయదుర్గం : పట్టణానికి తాగునీరు అందించే కణేకల్లు వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద తుంగభద్ర ఎగువ కాలువ నుంచి నీటిని పంపింగ్ చేసే కార్యక్రమాన్ని బుధవారం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, పాలక మండలి సభ్యులు ప్రారంభించారు. హెచ్చెల్సీ కెనాల్ నుంచి కణేకల్లులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులోకి తుంగభద్ర జలాల పంపింగ్‌కు వారు గంగపూజ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే నీటి సరఫరాలో అంతరాయం లేకుండా పంపింగ్ కోసం ఏర్పాటు చేసిన రూ. 50 లక్షల విలువైన 5 నూతన మోటార్లకు వీరాపురం పంపుహౌస్ వద్ద ఎమ్మెల్యే పూజలు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు సభ్యులు నాగవేణి, గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, పద్మజ, లావణ్య, గోవిందు, వన్నూరుస్వామి, మంజునాథ, సంజీవ, శ్రీలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, మున్సిపల్ ఇంజినీర్ సురేష్, జడ్పిటిసి మల్లికార్జున, నాయకులు, పాల్గొన్నారు.

చంద్రబాబుపై కేసు దారుణం

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

పుంగనూరు ఘటనలో చంద్రబాబుపై వైఎస్ఆర్‌సిపి నాయకులే దాడి చేసి, ఏ1గా కేసు నమోదు చేయడం దారుణం అని టిడిపి అనంతపురం అర్బన్ ఇన్‌ఛార్జి వైకుంఠ ప్రభాకర్ చౌదరి తెలిపారు. బుధవారం నియోజకవర్గం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి నాయకులు టిడిపి కార్యకర్తలపై దాడులు చేసి మళ్లీ టిడిపి కార్యకర్తల పైనే కేసులో పెట్టడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి, ఆయన తమ్ముడు ద్వారాకనాథ్ రెడ్డి అరచకాలు పేట్రోగిపోతున్నాయన్నారు.

ఎఫ్ఐఆర్ పత్రాలు దహనం

చంద్రబాబుపై ప్రభుత్వం ఏ1 ముద్దాయిగా పరిగణిస్తూ నమోదు చేయడాన్ని వ్యతిరేకిస్తూ టిడిపి నాయకులు ఎఫ్ఐఆర్ పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు. బుధవారం టిడిపి ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ వద్ద ఎఫ్ఐఆర్ కాపీలను దహనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలిపారు.